## క్లుప్తంగా

### క్రికెట్ టోర్నీ ప్రారంభం

మక్తల్: పట్టణంలో మక్తల్ కంట్రీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే, తనయుడు అచ్యుతరామ్‌రాజు కలిసి ఓపెనర్లుగా దిగి బ్యాటింగ్ ఆడారు.

### మిఠాయిల పంపిణీ



కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో శుక్రవారం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు చెన్నయ్యగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరంజీవి చేసిన సేవలకు మెచ్చి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు అందించడం గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నిజగుణ, పాండు, శ్రీను, భూదేవమ్మ, రాము, బాబు, మారుతీ, తిమ్మప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ



మాగనూర్: వీరశైవ సమాజం మండల కమిటీ క్యాలెండర్‌ను శుక్రవారం నేరడగం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతులు పంచమ సిద్ధలింగమహాస్వాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అభివృద్ధి ఆనందాలతో కూడి సుఖసంతోషాల సంవత్సరం కావాలని ఆయన ఆకాంక్షించారు.

### సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



కృష్ణా: మండలంలోని హిందుపూర్ పంచాయతీలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు సర్పంచ్ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఈ నెలతో వారి పదవి కాలం పూర్తి కావడంతో వారిని గౌరవంగా సన్మానించినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, వార్డు సభ్యులు ఉన్నారు.

### పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

కోస్గి: మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ గోవర్ధన్‌రెడ్డి పాఠశాలకు అవసరమైన రూ.10 వేల విలువైన సౌండ్ సిస్టంతోపాటు ఉపాధ్యాయులకు కావాల్సిన 10 కుర్చీలను సొంత ఖర్చులతో వితరణ చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కౌన్సిలర్ ఈ సందర్భంగా ప్రకటించారు. హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### రెనివట్ల పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్..



కోస్గి (మద్దూరు): మండలంలోని రెనివట్ల ఉన్నత పాఠశాలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సౌకర్యార్థం గడ్డమీది తిప్పన్న రూ.40 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేశారు. సర్పంచ్ భవాని, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ లాలమ్మ, హెచ్‌ఎం పాషా తిప్పన్నకు శాలువాతో సన్మానించారు.

### సిమ్యులేటర్ మిషన్ ప్రారంభం

నారాయణపేట రూరల్: జిల్లాలో మొదటిసారిగా సిమ్యులేటర్ మిషన్‌ను శుక్రవారం స్థానిక మోటర్ డ్రైవింగ్ స్కూల్‌లో ఎంవీఐ వీరస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లైసెన్స్ తీసుకునే సమయంలో సిమ్యులేటర్ మిషన్‌పై సులువుగా డ్రైవింగ్ నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తెలుసుకోవాలన్నారు. లైసెన్స్ తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు కారణమవుతుందన్నారు.





మరికల్‌లో ప్రభాతభేరీలో రంగురంగుల దుస్తులతో విద్యార్థుల నృత్యాలు



మరికల్‌లో అంబేడ్కర్ విగ్రహం ఎదుట జెండాను ఎగరవేస్తున్న నాయకులు



మరికల్‌లో ఎంపీడీఓ కార్యాలయంలో..



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో..

# మురిసిన మువ్వన్నెల జెండా



లక్ష్మీపూర్‌లో విద్యార్థుల నృత్యాలు



జిల్లా కోర్టు వద్ద మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని, జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ శైలజ, ఆర్టీసీ డిపోలో డీఎం లక్ష్మిసుధ, సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రంగారెడ్డి, తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, మండల పరిషత్‌లో ఎంపీడీఓ వెంకటయ్య త్రివర్ణపతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా సెంటర్‌చౌక్‌లో ఏబీవీపీ నాయకులు, బస్టాండ్ ఎదురుగా ఆటోయూనియన్, లయన్స్‌క్లబ్, బ్యాంకుల్లో మువ్వన్నెలజెండాను ఎగరవేశారు. పట్టణంలోని బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.

అదేవిధంగా డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ జెండాను ఎగరవేశారు.

కృష్ణా: మండల కేంద్రంలో తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎంపీపీ పూర్ణిమపాటిల్ ఆయా కార్యాలయాల్లో, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగరాజు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ సుదర్శన్‌గౌడ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ విజయ్‌భాస్కర్‌తో పాటు ఆయాశాఖల అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మపాటిల్, వైస్ ఎంపీపీ ఈశ్వరప్పగౌడ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్యామలమ్మ, వ్యవసాయ కార్యాలయం(రైతువేదిక)లో ఏఈఓ హరీష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మల్లేష్, సహకార సంఘంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు, ఐకేపీలో తిమ్మప్ప, పాఠశాలలో హెచ్‌ఎంలు శివరాజ్, నర్సింహులు, కేజీబీవీలో ఎస్‌ఓ రాధిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విరోజ, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు వేడుకలను నిర్వహించారు.

మక్తల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సువర్ణరాజు, పోలీస్‌స్టేషన్ ఎదుట సీఐ రాంలాల్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ వనజ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పావని, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద జెండా ఆవిష్కరించారు. ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

మరికల్: మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద, తహసీల్దార్ సునీత, సీఐ రాజేందర్‌నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రంథాపాలకుడు మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.



మక్తల్‌లో క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



కృష్ణా మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద..

కోస్గి: ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక మున్సిఫ్ కోర్టులో జడ్జి పర్వీన్ బేగం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కాళప్ప, కోస్గి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, గుండుమాల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాండు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శశిధర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాసులు, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

ధన్వాడ: మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రమేష్ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధూజ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, చేనేత సహకర సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు మాకంసత్యనారాయణ, మత్స్యకార్మిక సంఘం భవనం వద్ద అధ్యక్షుడు నర్సింహులునాయుడు జెండాలను ఆవిష్కరించారు.

కోస్గి (మద్దూరు): మద్దూరులో మొదటగా ఎస్‌ఐ సురేష్ పోలీస్‌స్టేషన్‌లో జెండావిష్కరణ చేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరుణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి జెండావిష్కరణ చేశారు. ఎమ్మార్సీలో క్లస్టర్ హెడ్‌మాస్టర్ వెంకట్‌రాంరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ శ్రావణ్‌కుమార్, పీఏసీఎస్‌లో చైర్మన్ నర్సింహ, చివరగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయరాములు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. అలాగే కొత్తపల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో అనిల్‌కుమార్ జెండావిష్కరణ చేశారు.



ధన్వాడలో వేషధారణలో విద్యార్థులు

నర్వ: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ జయరాములుశెట్టి, పీఏసీఎస్ వద్ద చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లారెడ్డి, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ రాజేందర్‌గౌడ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ కురుమయ్య, పీహెచ్‌సీ వద్ద వైద్యురాలు కృష్ణప్రియ, పంచాయతీ వద్ద సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల వద్ద హెచ్‌ఎంలు రాజేష్, మల్లేష్‌లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు.



మాద్వార్‌లో..



ధన్వాద చేనేత సహకార సంఘం వద్ద..



నర్వ మండల పరిషత్ వద్ద..

### ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఊట్కూరు: మండలంలో పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ గోకారి, తహసీల్దార్ కార్యాలయం శివశ్రీనివాస్, మండల్ పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మి, వ్యవసాయ కార్యాలయం దగ్గర నరేష్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగరవేశారు.

దామరగిద్ద: తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీడీఓ శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారులు అయోధ్య రామాలయ ప్రతిష్టాపనను ప్రతిబింబించేలా సీతారాముల వేషధారణ, స్వాతంత్ర సమర యోధుల వేషధారణ ఆకట్టుకున్నాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత కొండప్పను తహసీల్దార్ నాగజ్యోతి వేడుకల్లో ఘనంగా సన్మానించారు.



కోస్గిలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు



ఊట్కూరులో కోలాటం వేస్తున్న విద్యార్థులు



జిల్లా కేంద్రంలో విద్యార్థుల విన్యాసాలు..



బీజేపీ జిల్లా కార్యాలయంలో..



మాగనూర్ పంచాయతీ కార్యాలయం వద్ద..



బసిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో..



కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



నారాయణపేటలో ఆటోయూనియన్ నాయకులు..

## అధికారులు లేకుండా ప్రారంభోత్సవం



మోమినాపూర్‌లో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ గోవిందు

కోస్గి (మద్దూరు): పంచాయతీ భవనాలను అధికారులకు సమాచారం లేకుండానే సర్పంచ్‌లే ప్రారంభోత్సవాలు చేసి, వాటిపైనే గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగురువేసిన ఘటన మద్దూరు మండలంలోని మోమినాపూర్, కొత్తపల్లి మండలంలోని మన్నాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి కానుండడంతో శిలాఫలకాలను ప్రారంభించి జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలకు ఆయా పంచాయతీ కార్యదర్శులు కూడా హాజరుకాలేదు. దీంతో మోమినాపూర్ ఉపసర్పంచ్ హన్మంతు, మద్దూరు పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ ప్రోటోకాల్ లేకుండానే సర్పంచ్‌లు పంచాయతీ భవనాలను ప్రారంభించారని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డిని వివరణ కోరగా మాకు అధికారికంగా సమాచారం లేదన్నారు. ఇదే విషయాన్ని మోమినాపూర్ సర్పంచ్ గోవిందు, మన్నాపూర్ సర్పంచ్ గోవిందమ్మను వివరణ కోరగా పంచాయతీ భవనాలను ప్రారంభించుకోవడానికి మండల స్థాయి అధికారులను, కలెక్టర్‌ను అడిగినట్లు పేర్కొన్నారు. పీఆర్ అధికారులు మాత్రం అందుబాటులోకి రాలేదు.

## వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

ఊట్కూరు: కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ నాయకుడు కిరణ్ కోరారు. శుక్రవారం మండలంలోని పెద్దపొర్లలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులను పక్కదారి పట్టించేందుకు ఈ చట్టాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, కనకరాయుడు, బాలు, లింగప్ప, హనుమంతు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దపొర్లలో ట్రాక్టర్ ర్యాలీలో నాయకులు

## అధ్వానంగా బైరంపల్లి రహదారి



రహదారిపై నిలిచిన కల్వర్టు పనులు

మాగనూర్: మండలంలోని బైరంపల్లి గ్రామస్తుల రహదారి కష్టాలు తీరడం లేదు. ఒకవైపు గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. కొన్నేళ్లుగా కొత్త రహదారి ఏర్పాటుకు నిధులు మంజూరు కాక ఇబ్బందులు పడిన గ్రామస్తులు ప్రస్తుతం రూ.67లక్షల కల్వర్టు పనులు ప్రారంభించుకున్న గ్రామస్తులకు రైతుల ద్వారా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. రహదారి నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కల్వర్టు పనులు భూ సమస్యతో మధ్యలోనే ఆగిపోవడంతో కల్వర్టు కోసం తీసిన గోతులలో పొలాల నీరు వచ్చి చేరడంతో రాకపోకలకు అడ్డంకిగా మారాయని వాపోతున్నారు. అధికారులు చొరవ చూపి రహదారి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మోక్షమార్గం



సన్మానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

నారాయణపేట రూరల్: ప్రతి వ్యక్తి జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మోక్షమార్గం లభిస్తుందని శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్‌పురోహిత్ అన్నారు. శుక్రవారం సాయంత్రం శక్తిపీఠం ఆవరణలో నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి పిల్లల్లో దైవభక్తిని పెంపొందించాలని, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియచేస్తూ క్రమశిక్షణతో పెంచాలన్నారు. గోపూజ, గోసేవకు సమయం కేటాయించాలన్నారు. అనంతరం డైరీలను అందించి పలువురికి సన్మానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధన్‌మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాములు, మురళీధర్, విశ్వవాసు, శివానంద్ పాల్గొన్నారు.